**అడల్ట్స్ ఓన్లీ!**

# నిరీక్షణ

కాలేజీ క్యాంపస్ సందడిగా ఉంది.

మెరుపు తీగల్లాంటి అమ్మాయిలు కోల కళ్ళతో మత్తెక్కిస్తున్నారు.

సముద్ర కెరటాల్లో ఎగిసిపడే అందాలను ఆరబోస్తూ సయ్యాటలాడుతున్నారు.

అందరి చూపులూ వారిచుట్టూ గిరికీలు కొడుతున్నాయి. అందరి కళ్ళూ దీప్తివంతంగా ఉన్నాయి.

ఛలోక్తులు, చతురోక్తులూ...

నవ్వులు పూలజల్లులవుతున్నాయి.

హరిచందన గల గల నవ్వుతోంది. ఆమె పెదిమలు గుబాళిస్తున్న గులాబి రేకుల్లా కదిలాయి. నిలువెత్తు అందం జలపాతంలా కురిసింది.

టుడే ఈజ్ ద లాస్ట్ డే.

తలచుకుంటుంటేనే నాకు తల దిమ్మెక్కిపోతోంది. మనసంతా మసకబారిపోయింది. ఈ రోజుతో కాలేజీ లైఫ్‌కు స్వస్తి. మహత్తర అధ్యాయమొకటి జీవితంలో ముగిసిపోతోంది. అడ్డూ ఆపూ లేని ఆలోచనలు నన్ను ఉక్కిరి బిక్కిరి చేశాయి.

''అంతా చక్కగా ఎంజాయ్ చేస్తుంటే, నీవేంటీ శ్రీరామ్ ఇలా డల్‌గా ఉన్నావ్?'' హరిచందన నా భుజాల్ని పట్టుకుని సుతారంగా కుదిపింది.

''నా మనసులో ఏదో మధురమైన సవ్వడి వినిపిస్తోంది. ప్రేమస్మృతులు కదలాడుతున్నాయి'' ఆమె మొహంలోకి చూస్తూ చెప్పాను.

''నీవెప్పుడూ ఇలానే మాట్లాడతావు. ఓ పట్టాన నీ మాటలు అర్థం కావు. ఒకటడిగితే ఇంకోదానికి సమాధానం చెప్తావు. అయినా ఇది నీకేమీ కొత్త కాదులే!'' చురకేసింది హరిచందన.

''అంత ఈజీగా అర్థం అయితే థ్రిల్ ఏముంటుంది?'' అంటే ఆమె తుళ్ళింతగా నవ్వుతూ-

''నాకీ రోజు వెన్నెల్లో గోదావరి చూపించవూ..?'' అంది.

సుధలూరే ఆమె అధరాలు లయబద్ధంగా కదిలాయి.

''నీకు వెన్నెల్లో గోదావరిని చూపిస్తే మరి నాకేమిస్తావు? తనివితీరా నీ అందాల్ని చూసుకునే భాగ్యం కలిగిస్తావా?..''

''అంతవరకేనా, ఇంకేమైనా శ్రుతిమించిపోతావా?''

''అక్కడి నీను ఏది శాసిస్తే అదే''

''యూ...నాటీ.''

'అయితే నే రడీ''

''థాంక్యూ శ్రీరామ్''

''నేనే నీకు థాంక్స్ చెప్పాలి''

హరిచందన కనుబొమలు చిత్రంగా చిట్లించి మళ్ళీ గలగల నవ్వింది.

ఇదే చివరి ఛాన్సనుకుని ఫిజిక్సు లెక్చరర్ తన అనుభవాల గురించి తెగ దంచేస్తున్నాడు. తనలో ఓ గొప్ప నటుడు దాగి ఉన్నాడంటాడు. సినీ యాక్టరు ఛాన్సు చిటికలో తప్పిపోయిందని తల బాదేసుకున్నాడు. డాక్టరు కోర్సు కూడా అర్ధంతరంగా మానేయాల్సి వచ్చిందని, ఏ రకంగానూ తను ప్రజాసేవ చేయలేకపోయానని బాధపడిపోతుంటే-మీరు యాక్టరూ, డాక్టరూ కాలేకపోవడమే పెద్ద ప్రజాసేవంటూ కొటేషన్ ఇచ్చాడు తోకలేని తాతాజీ. అంతే నవ్వులు మార్మోగాయి.

సెన్సాఫ్ హ్యూమర్ గురించి బాగా తెలిసినట్టుంది కాబోలు అందరితో పాటే ఫిజిక్సు లెక్చరరూ విరగబడి నవ్వాడు.

అడ్రస్సులూ, ఆటోగ్రాఫులూ...

సరదాగా గడిచిపోయింది చివరి రోజు. అసంతృప్తిగా మిగిలింది నాకే.

పున్నమి వెన్నెల కురిసిన రాత్రి...

నేను రోజూ చూస్తున్న గోదావరి నది. వెన్నెల్లో ఎంత బావుందో!

పాల వెన్నెల్లో అందాలను వీక్షిస్తూ పరవశం అవుతున్న హరిచందనను చూస్తుంటే నాకూ మధురానుభూతులు కలుగుతున్నాయి.

నిండు పున్నమి పండు వెన్నెల్లో...

కొండలూ, కట్టడాలూ ప్రేమ సౌధపు అందాల్లా కనిపిస్తున్నాయి. కెరటాలపై



వెన్నెల నాట్యమాడుతున్నట్టుగా హృదయాలను ఓలలాడిస్తోంది. కెరటాల సవ్వడి సందడిగా ఉంది. అలలపైనుంచి వచ్చేగాలి మనసులో గిలిగింతలు పెడుతూంది. మనసులోని ఊహలు పడవ చుక్కానిలా ఒయ్యారంగా ఊగిసలాడుతున్నాయి. అందాల్ని తనివితీరా ఆస్వాదించే మీలాంటి ప్రేయసీ ప్రియుల కోసమే అన్నట్టుగా ఒంపులు తిరుగుతున్న గోదావరి వెన్నెలతో సరసాలాడుతోంది. దేవకన్యలా మిలమిల మెరిసే క్రీమ్ కలర్ శారీలో హరిచందన వెన్నెల్లో అందాల్ని కళ్ళు విప్పార్చుకుని చూస్తూనే ఉంది. ఆమెలో సరికొత్త భంగిమలు నాకు ఉల్లాసాన్నిస్తున్నాయి.

గోదావరి గాలి సోకినా, నీళ్ళు తాగినా కవిత్వం వస్తుందట-


హరిచందన చెప్పింది.

అది ఆది కావ్యం అవతరించిన పుణ్యస్థలి అంది. ఆదికవి నన్నయ్య నుంచి నేటి దాకా తెలుగు సాహితీ పూలతోటలో ఎన్నో పూలు వికసించిందిక్కడేనంది. చెప్పుకుంటే సముద్రమంత చరిత్ర గోదావరికీ ఉందంది.

పల్చటి చీరల్లో, ఒంటికి అతికించినట్టున్న భ్లౌజుల్లో అమ్మాయిలు ఒయ్యారంగా మెలికలు తిరుగుతున్నారు. తళతళలాడే మేని వస్త్రాలు అతివల అందాలను స్పృశిస్తూ అదృష్టం తమదేనంటూ గర్వంగా ఫీలవుతున్నట్టున్నాయి.

హరిచందన నదిలోని నీళ్ళను చేతిలోకి తీసుకుని పైకెగరేస్తుంటే-వెన్నెల కాంతిలో అవి ముత్యాలుగా జారి పడుతున్నట్టుగా కనిపిస్తున్నాయి. ఆమె నుదుటిపై ముంగురులు నదిలో అలలకి మల్లే ఊగిసలాడుతున్నాయి.

హరిచందన అందం వెన్నెల్లో విచ్చుకున్న సన్నజాజి పూవులా ఉంది. కెరటంలా ఎగిసిపడే ఆ నడుం ఒంపుపై వెన్నెల దోబూచులాడుతోంది. నదిలో అలలు పెదవి విప్పనిచోట వెన్నెల లీలలు గమ్మత్తుగా జరిగిపోతున్నాయి.



ఆ తన్మయత్వంలో అప్రయత్నంగా నా చేయి మెరుపు తీగలాంటి ఆమె నడుం చుట్టూ హత్తుకుంది.

ఆ క్షణంలో...

ఆమె ఎద పొంగుల్ని తనివితీరా చూశాను. నాకో కొత్తకోణం ఆమెలో కనిపించింది. మనసంతా ఉద్వేగంతో నిండింది. హరిచందన సన్నగా ఒణికింది.

పల్చటి చీరల్లో, ఒంటికి అతికించినట్టున్న బ్లౌజుల్లో అమ్మాయిలు ఒయ్యారంగా మెలికలు తిరుగుతున్నారు. తళతళలాడే మేని వస్త్రాలు అతివల అందాలను స్పృశిస్తూ అదృష్టం తమదేనంటూ గర్వంగా ఫీలవుతున్నట్టున్నాయి. హరిచందన నదిలోని నీళ్ళను చేతిలోకి తీసుకుని పైకెగరేస్తుంటే-వెన్నెల కాంతిలో అవి ముత్యాలుగా జారి పడుతున్నట్టుగా కనిపిస్తున్నాయి. ఆమె నుదుటిపై ముంగురులు నదిలో అలలకి మల్లే ఊగిసలాడుతున్నాయి.

ఆమె దేహాన్ని అంటిన సుగంధ పరిమళాన్ని గుండెనిండా ఆస్వాదించాను. మెడ ఒంపు తిరిగినచోట జంట పెదవులతో తాకాను. అదుపు తప్పిన నా చేయి ఆమె దేహంలోని ఇష్టమైన వాటికోసం ఆత్రంగా వెదికింది. ఎదపొంగుల మధ్య మొహం పెట్టి ముద్దులతో ముంచెత్తాను. చేతిని బలంగా నడుం చుట్టూ పెనవేసి పట్టుకుని గాఢంగా గుండెలకు హత్తుకున్నాను. అంత చలిలోనూ ఆమె నుదుటిపై శ్వేదబిందువులు అలముకున్నాయి. హరిచందన మళ్ళీ నా గుండెలపై వాలి అరమోడ్పు కన్నులతో వెన్నెల్లో గోదావరిని చూసింది. ఆ దృశ్యం మహా అద్భుతమంది! అదో కొత్త కోణం!

''నీకో రహస్యం చెప్పనా శ్రీరామ్..'' అంటూ హరిచందన సమ్మోహనంగా నావైపు చూసింది.

''ఊ...త్వరగా''

''నాకు నువ్వూ, నీకు నేనూ...'' కొంటెగా చెప్పింది.

''నా మనసులో ఏముందో తెలుసా నీకు?'' అన్నాను.

''అర్థంకాని భావాలున్నాయి'' అంటూ నా భుజాల్ని పట్టుకు మెల్లగా తోసింది.

''నా మనసులో నీ మనసుంది. మరి నీ మనసులో ఏముందో?'' ఆమె చేతిని మెత్తగా నొక్కుతూ అడిగాను.

''నా మనసులో ఏముందో నాకెలా తెలుస్తుంది? అది కాస్తా నీదగ్గరే ఉందన్నావుగా!'' సిగ్గు పడుతున్నట్టుగా చెప్పింది.

''మనకి పెళ్ళవుతుందా?'' ఆత్రంగా అడిగాను. నా ప్రశ్నకు ఆమె పెదవులపై లీలగా లాస్యం కనిపించింది.

''భూమ్యాకాశాల సాక్షిగా'' అంది వేదాంత ధోరణిలో. నాకు నవ్వొచ్చింది. అంతలోనే మళ్ళీ గుర్తొచ్చింది-

టు నైట్ ఈజ్ ద లాస్ట్ నైట్.


నా మనసులో అస్పష్టపు వెన్నెల. చైతన్యం కరవైంది. ఏదో వెలితి. పున్నమి వెన్నెల రాత్రి ఇట్టే గడిచిపోయింది.

హరిచందనకు వాళ్ల అంకుల్‌తో పెళ్ళి నిశ్చయం అయ్యిందట! అప్పట్నుంచీ మామధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు స్తంభించిపోయాయి. నా మనసు కకావికలం అయ్యింది. క్షణాలు యుగాల్లా గడిచాయి. మధుర స్మృతులే నాకు మిగిలాయి.

**కడియం త్రినాథస్వామి**

అవేనాకు ఊపిరిపోశాయి. హరిచందన నాకు తప్ప మరెవ్వరికీ దక్కకూడదని ప్రేమ తపస్సు చేశాను. అప్పుడే నాకు బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. ఉద్యోగమొచ్చిన వేళావిశేషమేమిటోగాని అన్నీ కలిసొచ్చాయి. మధురానుభవం ప్రతిఫలించింది. పెళ్ళయిన తర్వాత ప్రమోషనూ వచ్చింది. సిటీకి దూరంగా పోస్టింగ్. సిటీలోనే మకాం. అప్పట్నుంచీ హడావుడి మొదలైంది. మెకానికల్ లైఫయిపోయింది. మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకునే తీరిక లేకపోయింది.

అంతా బిజీ... బిజీ...




క్షణం కూడా తీరికలేని నాలో ఏ కొద్దిపాటో సహనం మిగిలిందంటే అది కాస్తా నా శ్రీమతి చలవే! నిత్య వసంతం లాంటి ఆమె ప్రేమలో కరిగిపోయాను. మా ప్రేమలో 'ప్రమోషన్' ఒక పుడకలా దాపురించింది. ప్రమోషను వద్దన్నాను. శ్రీమతే అభ్యంతరం పెట్టింది. తప్పలేదు. సరే అన్నాను.

పొద్దుట్నుంచీ ఆఫీసుకెళ్లి తిరగొచ్చేదాకా అంతా స్పీడే. ఏమాత్రం స్పీడు తగ్గినా రోజంగా పనిస్మెంటే. సిటీకి పదకొండు కిలోమీటర్ల దూరంలో బ్యాంకు. గతుకుల రోడ్డుపై అడ్వెంచర్లు. ఇంటికొచ్చి ఒంటినంటిన మురికి వదిలించుకునేసరికి టైం పది దాటుతుంది. అప్పటికే పిల్లలు కాస్తా నిద్రలోకి జారుకుంటారు. భోజనం అయిన తర్వాత కొద్ది నిమిషాలు శ్రీమతితో ముచ్చట్లు. టైం చాలదు. కాలం ఆగదు. ఆమెపై నాకున్న ప్రేమ తనివితీరదు. సుప్రభాతవేళ నుంచీ మళ్ళీ రొటీను సీను. ప్రకృతి దృశ్యాలను ఆస్వాదించటానికి టైమేదీ? సెలవుల్లో అవన్నీ సినిమాల్లోనే చుట్టానికల వాటు పడ్డాం.

ఇంటిపనీ, వంటపనీ శ్రీమతే చూసుకుంటుంది. దానికితోడు నా హడావిడి. ఎప్పుడైనా విసుక్కుంటుందేమోనని చూస్తుంటాను. ఆ తాలూకు భావాలేమీ ఆమెలో కనిపించవు. నేను ఆఫీసునుంచి వచ్చేసరికి ఆమె గేటుదగ్గరే ఉంటుంది. ఎదురొచ్చి బ్రీఫ్‌కేసు అందుకుంటుంది. షర్ట్ బటన్లు తనే తీస్తుంది. బట్టల్ని హేంగర్‌కి తగిలిస్తుంది. బాత్‌రూంలో వేణ్ణీళ్ళు సిద్ధం చేస్తుంది. ఎండలు మండిపోతున్నా నాకు వేణ్ణీళ్ళతోనే స్నానం చేయటం అలవాటు. కొబ్బరికోరు వేసిన కేరట్ కూరంటే నాకు మహా ఇష్టం. వారానికి రెండుమూడుసార్లైనా దాని రుచి చూపిస్తుంది. పెరట్లో సన్నజాజి పందిరి కింద కూచుని కాసేపు ముచ్చటించుకుంటాం. అవకాశం దొరికితే చాలు ఆమెలో బాపుకవిత్వం వెల్లువవుతుంది. తాజ్‌మహల్‌ను వెన్నెల్లో చూడాలని ఉంది! అంటుంది. ప్రేయురాలి కోసం షాజహాన్ నిర్మించిన దివ్య ప్రేమసౌధం గురించి నేను విన్నదానికన్నా ఎక్కువే చెబుతుంది. ఆమె మాటల్లో ఎన్నో భావవీచికలు ఉంటాయి.

నా శ్రీమతి మనసే కాదు మనిషీ సున్నితమే. గడ్డం తనకి ఏమాత్రం గుచ్చుకున్నా పొద్దున్నే షేవింగ్‌కి అన్నీ సిద్ధం చేస్తుంది. అది చూసి గడ్డం మీద చెయ్యి పెట్టి చూసుకుంటాను. కర్టెన్ చాటునుంచి నన్ను చూస్తూ ఆమె ముసి ముసి నవ్వులు కురిపిస్తుంది. ఇంటినుంచి ఆఫీసుకు బయలుదేరగానే ఆలోచనలకూ, అనుభూతులకూ గుడ్‌బై చెప్పేస్తాను. డ్యూటీలో నిమగ్నమైపోతే ఏమీ గుర్తుకురావు నా శ్రీమతి వదనం తప్ప. అర్జంటనుకుంటేనే ఆమె ఆఫీసుకు ఫోను చేస్తుంది. నాకుమాత్రం ఫోను చేసే తీరికుండదు.

ఆ రోజు ఆఫీసు నుంచి తిరిగొస్తుంటే..

కాలేజీ గేటుముందు జనప్రవాహం ఉంది. ఏంటని ఆరాతీశాను. ఎవరో కాలేజీ అమ్మాయిట. ఆమరణ నిరసన చేపట్టిందట. ప్రేమించి పరారైన ప్రియునితోనే పెళ్ళి జరిపించాలని డిమాండు పెట్టిందట. మహిళా సంఘాలు ఆమెకి మద్దతు ఇచ్చాయట. పరారైన ప్రియుని కోసం పోలీసులు గాలిస్తున్నారట- జనాలు చెప్పుకుంటున్నారు. కాలేజీ క్యాంపస్ చిందర వందరగా ఉంది. బయట కూడా ఇంచుమించు అదే పరిస్థితి. ఈలోగా ర్యాలీలూ, రాస్తారోకోలూ...

నిరసన తాలూకు నేపథ్య గాథను మరింత లోతుగా తెలుసుకోవాలని నాకు కుతూహలంగా ఉన్నా, టైం విలువ గురించి తెలిసినవాణ్ణి కాబట్టి అక్కడినుంచి వెంటనే జారుకున్నాను. అలా వచ్చేయటం చాలా మంచిదయ్యింది. నేను వచ్చేసిన తర్వాత పోలీసులు భాష్పవాయువు ప్రయోగించారట. లాఠీ ఛార్జి చేశారట. చాలా మంది గాయపడ్డారట. పేపర్లో చదివాను.

ప్రేమ పేరుతో కావలినదంతా జుర్రుకుని పరారైన ప్రియునికోసం దీక్షబూనిన ఆ పిచ్చిపిల్ల ఫోటో పేపర్లో వచ్చింది. ఆఫీసు నుంచి రాగానే పేపరు క్లిప్పింగ్‌ను నా శ్రీమతికి చూపించాను. పూర్తిగా చదివింది. నవ్వి ఊరుకుంది. అంతకుమించి కామెంటు చేయలేదు. నిరసన చేస్తున్న ఆ కాలేజీ అమ్మాయికి మనసులో కూడా నేను ఏమాత్రం మద్దతు ఇవ్వలేకపోయాను.

పోలీసులు వెదికి తెచ్చే ప్రియుణ్ని కట్టుకుని ఎంతకాలం కాపురం చేస్తుందీ పిచ్చి మొహం..?

నాకు జాలేసింది.

రెండక్షరాల ప్రేమ ఒక పట్టాన ఎవరికీ అర్థం కాదు. పరమార్థం బోధపడితే విడిపోవటం అంత సులువూ కాదు.

ఆలోచనల మధ్యే నిద్రపట్టేసింది.

తెల్లారినా ఇంకా స్వప్నలోకంలో కిలకిలరావాలూ వినిపిస్తున్నట్టుగా భలే సందడిగా ఉంది. తెలిసిపోయింది.

టుడే ఈజ్ ద మేరేజ్ డే.

హరిచందన నా అర్ధాంగి అయిన మధురమైన రోజు.

మధురానుభవం పెళ్ళిగా ప్రతిఫలించిన పసందైన రోజు.

హరిచందన పసిడి రంగు చీరెలో తళతళలాడుతోంది.

నాజూకైన ఆమె కాళ్ళకు పసుపు పూత. మెడకింద గంధం.

మొహంలో తొణికిసలాడే చిర్నవ్వు. పదహారేళ్ళ పరువం ఆమెలో నాకు కనిపించింది. ఆ కొత్తకోణం నాకు కనిపించగానే ఉత్సాహం ఉరకలేసింది. మధురానుభూతిని మౌనంగా పంచుకున్నట్టుగా హరిచందన నా గుండెలమీద ఒదిగింది. మెల్లగా నా మనసులో ఏదో వెలితి చోటు చేసుకుంటోంది. మరో మధురమైన రోజు కోసం రేపట్నుంచే నిరీక్షించాలి! ★

**A జోక్**

## సందేహం

ఇంటికొచ్చాక డాక్టర్ ధర్మేంద్ర తన భార్యతో ''ఈవేళ చాలా అలసిపోయాను. కాఫీ త్వరగా ఇవ్వు'' అన్నాడు.

కాఫీ ఇస్తూ అడిగింది భార్య ఆసక్తిగా.

''ఈవేళ ఎందుకింత అలసిపోయారు?''

''మా హాస్పిటల్‌లో ఒకే కాన్పులో నలుగురు పిల్లలు పుట్టారు. నీకోసంగతి తెలుసా? అరవై వేలసార్లలో ఒక్కసారే ఇలా జరుగుతుంది.''

''ఓ గాడ్..! అరవైవేల సార్లే, మరి ఇంట్లో పనులన్నీ ఎవరు చేసినట్లో!'' ఆశ్చర్యపోయింది భార్య.

-గుత్తుల శ్రీనివాసరావు (దొంతికుర్రు)